## సచిన్ రికార్డు బద్దలు కొట్టిన కోహ్లీ

భారత క్రికెట్ స్టార్ విరాట్ కోహ్లీ వన్డే ఫార్మాట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న అత్యధిక సెంచరీల రికార్డును అధిగమించి, ఓ ఫార్మాట్‌లో అత్యధిక శతకాలు బాదిన ఆటగాడిగా నిలిచాడు. ఆదివారం రాంచీలో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో అద్భుత శతకం బాదిన కోహ్లీ.. వన్డేల్లో తన 52వ సెంచరీని నమోదు చేశాడు.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | సోమవారం | 01-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:309 | పేజీలు: 4 | వెల: రూ.1/-




### టీజీఎస్‌ఆర్టీసీ ప్రయాణికులకు

## గుడ్ న్యూస్

- పండుగల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులకు వెసులుబాటు
- ఇప్పటికే ఉన్న సదుపాయంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని నిర్ణయం
- ఏసీ, స్లీపర్ బస్సులను పెంచుతున్న ఆర్టీసీ

హైదరాబాద్,నవంబర్30,(నిజం చెపుతాం)

ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సేవలు అందించే దిశగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై బస్సు ప్రయాణానికి 60 రోజుల ముందుగానే టికెట్లను రిజర్వేషన్ చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ప్రకటించింది.

### విజేతల ధైర్యం, పట్టుదల దేశానికే

# స్ఫూర్తిదాయకం

### భారత క్రీడారంగానికి ఇది 'సూపర్ హిట్' నెల

- మహిళల క్రికెట్, కబడ్డీ ప్రపంచకప్‌ల విజయాలపై ప్రత్యేక అభినందనలు
- అంధుల మహిళా క్రికెట్ జట్టు విజయం చరిత్రలో నిలిచిపోతుందన్న ప్రధాని
- డెఫ్లింపిక్స్, వరల్డ్ బాక్సింగ్‌లోనూ పతకాల పంట పండించిన భారత క్రీడాకారులు
- 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ ప్రశంసల వర్షం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ,నవంబర్30,(నిజం చెపుతాం)

భారత క్రీడా రంగానికి గడిచిన నెల ఒక సూపర్ హిట్ నెలగా నిలిచిపోయిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 128వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడుతూ.. పలు అంతర్జాతీయ క్రీడా పోటీలలో భారత క్రీడాకారులు సాధించిన అద్భుత విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. క్రికెట్ నుంచి కబడ్డీ, బాక్సింగ్ వరకు వివిధ రంగాల్లో మన అథ్లెట్లు దేశానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, "భారత క్రీడా రంగం పరంగా ఈ నెల ఒక సూపర్ హిట్‌గా నిలిచింది. ఐసీసీ మహిళల ప్రపంచ కప్ గెలవడంతో ఈ నెల ప్రారంభమైంది. ఐసీసీ మహిళల ప్రపంచ కప్ గెలవడంతో ఈ నెల ప్రారంభమైంది. ఆ తర్వాత కూడా క్రీడా మైదానాల్లో మన వాళ్ల జోరు కొనసాగింది. కొద్ది రోజుల క్రితం టోక్యోలో జరిగిన డెఫ్లింపిక్స్‌లో భారత క్రీడాకారులు 20 పతకాలు సాధించి, ఇప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు" అని తెలిపారు.




### తొలి విడతకు వెల్లువెత్తిన

# నామినేషన్లు

### తొలి విడత పంచాయతీ ఎన్నికలకు 25 వేలకు పైగా నామినేషన్లు దాఖలు

హైదరాబాద్,నవంబర్30,(నిజం చెపుతాం)

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడతకు నామినేషన్ల పర్వం ముగిసింది. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో డిసెంబర్ 11న జరగనున్న మొదటి దశ ఎన్నికల కోసం సర్పంచ్ పదవులకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 4,236 గ్రామ పంచాయతీలకు గాను 25,654 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల చివరి రోజైన శనివారం ఒక్కరోజే 17,940 మంది తమ పత్రాలు సమర్పించడం విశేషం. అటు వార్డు సభ్యుల స్థానాలకు కూడా తీవ్రమైన పోటీ నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా 37,440 వార్డులకు 82,276 నామినేషన్లు దాఖలయ్యాయని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదివారం వెల్లడించింది. ప్రస్తుతం అధికారులు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ చేపట్టారు. అర్హులైన అభ్యర్థుల జాబితాను ఆదివారం రాత్రికి ప్రకటించే అవకాశం ఉంది. నామినేషన్లపై అభ్యంతరాలను డిసెంబర్ 1న స్వీకరించి, 2వ తేదీన పరిష్కరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 4 చివరి తేదీ.



### 37మంది మావోయిస్టులు

## లొంగుబాటు

చర్ల నవంబర్ 30 (నిజం చెపుతాం)

ఛత్తీస్గఢ్ రాష్ట్రం దంతేవాడ పోలీసుల ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 12 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. వీరందరిపై 67 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ గౌరవ్ రాయి మాట్లాడుతూ లొంగిపోయిన మావోయిస్టుల్లో మిలీషియా, పార్టీ సభ్యులు ఉన్నారని తెలిపారు. అడవుల్లో ఉండి మావోయిస్టులు సాధించేది ఏమీ లేదని స్వచ్ఛందంగా లొంగిపోతే ప్రభుత్వం నుండి అన్ని రకాలుగా ఆదుకుంటామని ఎస్పీ తెలిపారు. ఇప్పటికే లొంగిపోయిన మావోయిస్టులపై ఉన్న రివార్డులు అందజేస్తామని తెలిపారు

### ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం వల్లే

# నష్టం పెరిగింది

### కొండగట్టు అగ్నిప్రమాద ఘటనపై కేటీఆర్ దిగ్భ్రాంతి

- బాధిత కుటుంబాలకు రూ. 30 లక్షల చొప్పున సాయం అందించాలని డిమాండ్
- బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,నవంబర్30,(నిజం చెపుతాం)

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగానే భారీ ఆస్తి నష్టం జరిగిందని ఆరోపించారు. సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, ఒక్కో కుటుంబానికి రూ. 30 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్, నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# దిత్వా తుపాను ముప్పు

- బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాను
- ఏపీ, తమిళనాడు తీర ప్రాంతాలకు హెచ్చరిక
- తుపాను వేళ టెలికాం సేవలపై కేంద్రం ప్రత్యేక దృష్టి
- తమిళనాడులో ఇప్పటికే ముగ్గురు మృతి, పంటలకు నష్టం



న్యూఢిల్లీ,నవంబర్30,(నిజం చెపుతాం)

బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వా' తుపాను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీరాల వైపు దూసుకొస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర టెలికాం శాఖ ముందస్తుగా అప్రమత్తమైంది. తుఫాను సమయంలో టెలికాం నెట్‌వర్క్‌లకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 24ఐ7 పనిచేసేలా ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. టెలికాం సర్వీస్ ప్రొవైడర్లతో సమన్వయం చేసుకుంటూ, జిల్లా యంత్రాంగాలు, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థలకు తక్షణ సమాచారం అందించనుంది. అన్ని టెలికాం కంపెనీలు తమ సేవలను నిరంతరాయంగా కొనసాగించాలని, జనరేటర్లకు అవసరమైన ఇంధనాన్ని, అత్యవసర పవర్ బ్యాకప్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని డాట్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అలాగే, ప్రభావితమయ్యే జిల్లాల్లో సహాయక బృందాలను మోహరించాలని సూచించింది. త్యవసర పరిస్థితుల్లో కమ్యూనికేషన్ కొనసాగేలా అన్ని నెట్‌వర్క్‌లలో ఇంట్రా సర్కిల్ రోమింగ్, సెల్ బ్రాడ్‌కాస్ట్ సేవలను కూడా పరీక్షించినట్లు కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది.



## కేరళలో టీవీ రేటింగ్స్ స్కామ్

- రూ. 100 కోట్లు లంచమిచ్చిన టీవీ చానల్
- బార్క్ ఉద్యోగికి క్రిప్టో కరెన్సీ రూపంలో లంచం ఇచ్చినట్టు ఆరోపణలు

కేరళ మీడియా రంగంలో ఓ భారీ కుంభకోణం తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఓ స్థానిక టీవీ చానల్ తమ రేటింగ్స్‌ను కృత్రిమంగా పెంచుకునేందుకు ఏకంగా రూ.100 కోట్లు లంచం ఇచ్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మొత్తాన్ని బ్రాడ్‌కాస్ట్ ఆడియెన్స్ రీసెర్చ్ కౌన్సిల్ (బార్క్) ఉద్యోగికి క్రిప్టో కరెన్సీ రూపంలో చెల్లించినట్లు 'ట్వంటీఫోర్ న్యూస్' అనే మరో చానల్ సంచలన కథనాన్ని ప్రసారం చేసింది.

### రైతుల సమస్యలపై

# పార్లమెంటులో పోరాడాలి

- తుపాను నష్టపరిహారం, కనీస మద్దతు ధర కోసం పట్టుబట్టాలని ఆదేశం
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపు



అమరావతి,నవంబర్30,(నిజం చెపుతాం)

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభంతో పాటు, ఆంధ్రప్రదేశ్ హక్కుల సాధన కోసం పార్లమెంటులో గట్టిగా పోరాడాలని వైసీపీ అధినేత జగన్ పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. సోమవారం నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎంపీలతో సమావేశమయ్యారు. తుఫాను నష్టంతో పాటు, పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్ పీ) లభించకపోవడంతో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, ఈ అంశాలపైనే ప్రధానంగా దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు.

### తమిళనాడులో

# ఘోర రోడ్డు ప్రమాదం

- 11 మంది దుర్మరణం
- శివగంగ జిల్లా తిరుపత్తూర్ సమీపంలో ఘటన
- కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో పెరగనున్న మృతుల సంఖ్య



తమిళనాడులో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శివగంగ జిల్లాలోని తిరుపత్తూర్ సమీపంలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో ఒక చిన్నారితో సహా 11 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే, ఒక బస్సు తిరుప్పూర్ నుంచి కారైకుడి వస్తుండగా... మరో బస్సు కారైకుడి నుంచి దిండిగల్‌కు ప్రయాణిస్తోంది. తిరుపత్తూర్ వద్దకు రాగానే ఈ రెండు బస్సులు ఢీకొన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను శివగంగ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఆటో యూనియన్ సభ్యులు ఎలమ్మ తల్లికి ప్రత్యక పూజలు

శేరిలింగంపల్లి, నవంబర్ 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మరియు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఆటో యూనియన్ సభ్యులతో కలిసి ఎల్లమ్మ తల్లికి ప్రతేకా పూజలు జర్పడం జరిగింది. అమ్మవారి కృప తో అందరు బాగుండాలి సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలి అని కోరారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పోలీస్ అధికారులకి సహకరిస్తూ యూనియన్ సభ్యులు కలిసికటుగా ఉంటూ మన యూనియన్ ని ముందుకి నడపాలి అని కోరారుయూనియన్ ఏరియాస్ ఐఐఐటి, ఇన్ఫోసిస్, గచ్చిబౌలి, విప్రో రంగారెడ్డి డిస్ట్రిక్ట్.ఈ కార్యక్రమం లో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్, లీగల్ అడ్వైసర్ కే. ఎన్. రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ వాకిటి శంకర్, జనరల్ సెక్రటరీ గడ్డం శ్రీనివాస్, కోశాధికారి జంగయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు డివిజన్ జనరల్ సెక్రటరీ రవీందర్ గౌడ్, శ్రీశైలం యాదవ్, టీ. బీమేష్, బాలరాజు, గంగాధర్, కృష్ణ, బషీద్, యాదయ్య, రాజు, జనార్దన్ తదితరులు పాలుగోన్నారు.







# బోథ్ ఎక్స్ రోడ్ వద్ద ఘోర రోడు ప్రమాదం

నేరడిగొండ నవంబర్ 30(నిజం న్యూస్, ప్రతినిధి): నేరడిగొండ మండలంలోని బోథ్ ఎక్స్ రోడ్ వద్ద ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అదిలాబాద్ వైపు ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు, లారీ బోథ్ ఎక్స్ రోడ్ సమీపంలో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులు చనిపోయినట్లు మరియు కొంతమంది ప్రయాణికులకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరగడంతో కిలో మీటర్ పొడవున ట్రాఫిక్ జామ్ అయ్యింది. సమాచారం తెలిసిన వెంటనే స్థానిక నేరడిగొండ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ లు క్లియర్ చేశారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిని 108 లో



ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# భోగస్ సర్టిఫికెట్‌లతో.. గిరిజనేతరులు నామినేషన్లు

**- జి ఎస్ పి.. పాయం. ఆరోపణ**

చర్ల నవంబర్ 30 (నిజం చెపుతాం)చర్ల మండలంలో కొన్ని పంచాయితీలో అక్రమ ఎస్టి బోగ స్ సర్టిఫికెట్లతో ఎస్టి రిజర్వ్ స్థానాల్లో నామినేషన్ దాఖలు చేసిన స్థానిక గిరిజనేతరులపై కేసులు నమోదు చేయాలని . రాష్ట్ర అధ్యక్షులు పాయం. ఆరోపించారుఆదివారం చర్ల మండల కేంద్రంలో పూణేం వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ చర్ల మండలంలో కొన్ని పంచాయతీలో ముఖ్యంగా లింగాపురం పంచాయతీలో లంబాడి సామజిక వర్గానికి చెందిన అభ్యర్థిని కాంగ్రెస్ ఒక వర్గం సపోర్ట్ చేసి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడంలో ఆదివాసుల ఆత్మగౌరాన్ని కించపరిచే విధంగా ఉన్నదని . రాష్ట్రంలో ముఖ్యంగా లంబాడాల మీద ఉద్యమాలు తీవ్రతంగా కొనసాగుతున్న సందర్భంలో కాంగ్రెస్ నాయకులు పున పరిశీలన చేసుకోవాలని



అన్నారుచర్ల మేజర్ పంచాయతీలో కూడా కొన్ని వార్డులలో బోగస్ సర్టిఫికెట్తో రిజర్వ్ స్థానాల్లో నామినేషన్ దాఖలు చేశారని మా దృష్టికి వచ్చాయని వాటిపై పూర్తి విచారణ చేసి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని. అన్నారు . ఈ కార్యక్రమంలో ఇర్పా ప్రకాష్. ఎలకం ఆదినారాయణ. రేగా ఆంధ్ర య్యా. బేతా ప్రసాద్. పాల్గొన్నారు..

# బీసీలకు 42 శాతం ఇస్తానని నమ్మించి నమ్మకద్రోహం చేసిన రేవంత్ రెడ్డి

**- రెడ్డి అభ్యర్థులు ఎక్కడ పోటీ చేసిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలు కలిసి ఓడించాలి,జనరల్ స్థానాల్లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అభ్యర్థులు పోటీ చేయాలి**

**- యువతీ యువకులు పెద్ద ఎత్తున పోటీ చేయాలే**

**- తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 30 (నిజం చెపుతాం) తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పానంక ఘాటుగ విమర్శలు చేసిండు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తమని ఆశ జూపెట్టి, నమ్మక ద్రోహం జేసిన రేవంత్ రెడ్డికి స్థానిక ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలె అని కొమ్ముల ప్రవీణ్ రాజ్ గట్టిగ హెచ్చరించిండు. ఈ ద్రోహం పానంక, తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) పిలుపు మేరకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ జనం అంతా ఒక్కటై తిరగబడాలె అని కొమ్ముల ప్రవీణ్ రాజ్ పిలుపునిచ్చిండు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) వ్యూహం ప్రకారం, రాబోయే స్థానిక ఎన్నికలల్ల రెడ్డి అభ్యర్థులు ఎక్కడ పోటీ జేసినా,ఆజాగలల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ జనం మొత్తం కలిసికట్టుగ నిలబడి వాళ్ళను ఓడగొట్టాలె. అంతేకాకుంట, తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) లక్ష్యం నెరవేరాలె అంటె, జనరల్ స్థానాలల్ల కూడ బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ అభ్యర్థులే నిలబడాలె. ముఖ్యంగ,బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ యవ్వన బిడ్డలు (యువతీ యువకులు) ఊర్లల్ల పెద్ద ఎత్తున పోటీ జేసి, రేవంత్ రెడ్డి గవర్నమెంట్‌కు తమ సత్తా జూపెట్టాలె అని కొమ్ముల ప్రవీణ్ రాజ్ ఉద్ఘాటించిండు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) నాయకత్వంలోనే రాజ్యాధికారం సాధ్యమైతది అని ఆయన నొక్కి చెప్పిండు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భావన శివ వీర రెడ్డి,కోట్ల వాసుదేవ్ చంద్రశేఖర్, జర్నలిస్ట్ సుదర్శన్ గౌడ్ సంఘీ శోభన్ టిఆర్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మణుగూరులో రాధా హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**- వందలాది మందికి వైద్య పరీక్షలు**

**- ఉచిత మందుల పంపిణీ**

**- వైద్యులతో మణుగూరు పట్టణ ప్రముఖులు.**

**- మెరుగైన సేవలందించడమే లక్ష్యం**

**- వైద్యులు డాక్టర్ మార్తి సాయి మహన్ యాదవ్ డాక్టర్ ఆలీనా శాంతి,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు,నవంబర్ 30, (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చాపల మార్కెట్ ఏరియాలోని మాంటిసోరి పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఆదివారం సిఎస్బి బ్యాంక్ సహకారంతో భద్రాచలం పట్టణానికి చెందిన రాధా హాస్పటల్ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ మెగా హెల్త్ క్యాంపులో డాక్టర్ సాయి మోహన్ యాదవ్ ఎంబిబిఎస్, ఎండి జనరల్ ఫిజీషియన్, డాక్టర్ ఆలిన శాంతి గైనకాలజిస్ట్ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 300 మంది బిపి,షుగర్, థైరాయిడ్, వంటి జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించుకున్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. భద్రాచలం పట్టణంలో కొత్తగా రాధా హాస్పటల్ ప్రారంభించిన నాటి నుండి ప్రజల ఆదర అభిమానులను పొందారు. ఈ వైద్య శిబిరాన్ని మణుగూరు పట్టణానికి చెందిన ఎక్సెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ అధినేత యూసఫ్ షరీఫ్, మణుగూరు ఆంధ్ర ప్రభ పిసి ఇంచార్జ్ టి వై జె ఏ జిల్లా అధ్యక్షులు మార్తి శ్రీనివాసరావు, భద్రాచలం అబ్రహం రాజేష్ సి ఎస్ బి బ్యాంక్ మేనేజర్,వారి సిబ్బంది మరియు రాధ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో మాజీ ఎంపీ సోయం బాపురావు తో కలిసి హాజరైన బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్

నేరడిగొండ /ఆదిలాబాద్ నవంబర్ 30(నిజం న్యూస్, ప్రతినిధి) : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో సెంట్రల్ గార్డెన్స్‌లో నేడు నిర్వహించిన డీసీసీ టీఎన్జీవోఅధ్యక్షుడు నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో మాజీ ఎంపీ సోయం బాపురావుతో కలిసి హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ప్రధాన లక్ష్యమని, అందరు నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారుసర్పంచ్ అభ్యర్థుల ఎంపికలో కొత్త, పాత అన్న తేడా లేకుండా, గ్రామ ప్రజల అభిప్రాయాలనే మరియు అందరు కాంగ్రెస్ పార్టీ నాయకుల అభిప్రాయం ప్రాధాన్యం ఇస్తామని, అందరం ఏకతాటిపై నడిచి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని గజేందర్ స్పష్టం చేశారు. పార్టీ కార్యక్రమాలు,



వ్యూహ రచనలో నియోజకవర్గ ఇంచార్జిలతో సమన్వయం తప్పనిసరిగా ఉండాలని సూచిస్తూ, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా శ్రమించాలని నాయకులను, కార్యకర్తలను ఆయన ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీస్ మీ పోలీస్





**- పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు**

నవంబర్ 30 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)చిట్యాల వెంగపేట్ నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేసిన పటిష్ట బందోబస్తును స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యే విధంగా అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీగా భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపిఎస్ సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో ఈరోజు నిర్మల్ రూలర్ ప్రాంతంలోని చిట్యాల వేంగపేట్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాటు బందోబస్తు పరిశీలిస్తూ స్వయంగా జిల్లా ఎస్పీ పరిశీలించారు నామినేషన్ వేసే సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా శాంతియుతమైన వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ పూర్తయి ఏ విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పి స్పష్టం చేశారు ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు నిర్మల్ ఏఎస్పి రాజేష్ మీన ఐపీఎస్ రూలర్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఏసీబీ ఇన్స్పెక్టర్ సమ్మయ్య ఎస్సై లింబాద్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి చైర్మన్ కి ప్రెస్ క్లబ్ వినతి పత్రం



**- 42 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్లతో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్**

**- సానుకూలంగా స్పందించిన చైర్మన్ బలరాం ఐ ఆర్ ఎస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ కొత్తగూడెం నవంబర్ 30 (నిజం చెపుతాం ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి చైర్మన్ %ఓ% మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ,ఐ ఆర్ ఎస్ కి జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ 42 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్లతో ఏర్పాటుచేసిన ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు వినతి పత్రం అందజేయడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ఐ ఆర్ ఎస్ చెమట చుక్కలకు తర్ఫీదు అనే కార్యక్రమానికి సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ సి ఆర్‌ఏ క్లబ్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా సింగరేణి కార్మికుల పిల్లలు ఉన్నత విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ ఉండాలి దానికోసం సింగరేణి సంస్థ మీకు సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేసినారు.. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ %ఓ% సబ్యులు చైర్మన్ మ్యానేజింగ్ డైరెక్టర్ నీ కలిసి జిల్లా ప్రెస్ క్లబ్ రూమ్ కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన సింగరేణి చైర్మన్ ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు ఎంప్లాయిస్ వారి ఫ్యామిలీ మెంబెర్స్, స్టూడెంట్స్, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి,బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 30,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని మల్లారెడ్డి గూడెం బిజెపి,బిఆర్ఎస్ పార్టీల నుండి నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోతు శ్రీను నాయక్,మల్లారెడ్డి గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్రి ఐలయ్య,ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఇందులో భాగంగా గ్రామ దేవాలయ మాజీ అధ్యక్షులు నర్రి మల్లేష్,నర్రి అంజ,నర్రి శ్రీను,నర్రి స్వామి,నర్రి ప్రసాద్,నర్రి నవీన్,నర్రి రాజు,నర్రి ప్రసాద్,బిరఎస్ మాజీ గ్రామ శాఖ,మాజీ వార్డు మెంబర్ సిరిపంగి పెద్దులు,దృశ్య వరుణ్,సిరిపంగి జయంత్,సిరిపంగి వంశీ,సిరిపంగి చందు,సిరిపంగి సాయి,రాజేష్ చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,గ్రామ నాయకులు,మల్లారెడ్డి గూడెం యంగ్ స్టార్ యూత్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ ని సన్మానించిన నేరడిగొండ మండల కాంగ్రెస్ నాయకులు

నేరడిగొండ నవంబర్ 30(నిజం న్యూస్, రిపోర్టర్ ): అదిలాబాద్ జిల్లా నేడిగొండ మండలం లోని కాంగ్రెస్ నాయకులు ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ ని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో నేరడిగొండ మండల కాంగ్రెస్ నాయకులు తేజాపూర్ మాజీ సర్పంచ్ ప్రఫుల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రామ్ లక్ష్మణ్ గౌడ్, సంజీవ్, కుమారి మాజీ ఉపసర్పంచ్ గడ్డం నరేష్ రెడ్డి, చంద్రశేఖర్, బుకా రాములు తదితరులు ఉన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం





చౌటుప్పల్,నవంబర్30 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల కేంద్రం వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్న సంతర్పణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలాదరులకు అన్నదానం కార్యక్రమము నిర్వహించారు.అక్టోబర్30 ఆదివారం21వ రోజున అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొమరెల్లి శివ సంతోష్ రెడ్డి-సంతోషిణి దంపతులు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం మా పూర్వ జన్మ సుకృతం అని అదృష్టంగా భావించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని అయుర ఆరోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్,సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్,స్వాములు పోల్దాస్ రాజు,చెరుకు రాము గౌడ్,ఉష్కాగుల శ్రీశైలం గౌడ్,దాసరి మురళి స్వామి,వంగూరి శ్రీను,చెవగొని గణేష్ గౌడ్,మార్గం శేఖర్,బందారాపు శివ గౌడ్,అందొజు సన్నిధ్ చారి,అప్పడి శేఖర్ రెడ్డి,బోడిగే భాను గౌడ్,చెరుకు చైతన్య,చందు గౌడ్,తోర్పునూరి సాయి,సాయిలు గౌడ్,శివ ప్రసాద్ గౌడ్,కల్యాణ్ స్వామి,ఆలయం కమిటి సభ్యులు,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు,పారిశ్రామిక వేత్తలు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాంకుడోత్ రాజు నాయక్ కి సముచిత స్థానం దక్కేనా



సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 30,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వాచ్య తండా గ్రామానికి చెందిన వాంకుడోత్ రాజు నాయక్ బిఆర్ఎస్ పార్టీ లో క్రియాశీలకంగా పని చేస్తూ,మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా గుర్తింపు పొంది పార్టీ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్నారు.ఆయన పార్టీ అభివృద్ధికి చేస్తున్నటువంటి కృషికి నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక ఎన్నికల నగరా మోగింది.ఈ సందర్భంగా ఆయనకు స్థానిక ఎన్నికలలో తగిన గుర్తింపుని ఇచ్చి,స్థానిక ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హుడనని తెలియజేశారు.ఒకవేళ పార్టీ ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికలలో పార్టీ సూచించిన అభ్యర్థులను ముందుండి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నానని పత్రిక ముఖంగా రాజు నాయక్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీ చేసిన ఏసీపీ





యాదగిరిగుట్ట,నవంబర్ 30(నిజంచెపుతాం) స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో యాదాద్రి ఏసీపీ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయగిరి రోడ్డు లోని సన్నిధి హోటల్ వద్ద వాహన తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ఇలాంటి సరైన ఆధారాలు లేకుండా అధిక మొత్తంలో నగదు,లేదా మద్యం రవాణా చేస్తూ దొరికితే సంబంధిత నగదు,మద్యం తక్షణమే సీజ్ చేయబడతాయని తెలిపారు.ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట సీఐ భాస్కర్, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మునుగోడు మండలంలోని సర్పంచుల నామినేషన్ల వేసిన జాబితా

మునుగోడు నవంబర్ 30 (నిజం న్యూస్): మునుగోడు మండలంలోని సర్పంచ్ పోటీ చేసిన అభ్యర్థుల జాబితా మొత్తం 28 సర్పంచ్లకు గాను 237 సర్పంచుల అభ్యర్థులు పోటీ చేశారు. 244 వార్డులకు 707 మంది పోటీ చేశారు అత్యధికంగా చొల్లేడులో 27 మంది సర్పంచుల అభ్యర్థులు నామినేషన్ వేశారు అని ఎంపీడీవో గంగుల యుగంధర్ రెడ్డి తెలిపారు...

# మోడరన్ అవగాహన సదస్సుకి అత్యద్భుత రీతిలో విశేష స్పందన



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 30..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం పట్టణంలోని మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ఇంటర్ విద్యపై అవగాహన సదస్సుకు కని విని ఎరుగని రీతిలో విశేష స్పందన లభించింది.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన 1618 మంది విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఈ సదస్సుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ.... విద్యార్థికి టెన్త్ క్లాస్ అత్యంత కీలకమని, టెన్త్ క్లాస్ పబ్లిక్ పరీక్షల అనంతరం ఇంటర్ విద్యలో తీసుకునే నిర్ణయం భవిష్యత్ కి భరోసాగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతిభ గల విద్యార్థులకు మోడరన్ విద్యాసంస్థలు అందజేస్తున్న మెరిట్ స్కాలర్షిప్స్ ను సద్వినియోగం చేసుకోవాలని రావు సూచించారు.డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... అభిరుచికి తగిన కోర్సులను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ విద్యార్థులకు ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు.అనంతరం ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ...టెన్త్ క్లాస్ తర్వాత ఇంటర్మీడియట్ లో ఉండే వివిధ కోర్సులను కులంకుశంగా వివరించారు. ఆయా కోర్సులను అభ్యసించడం ద్వారా కలిగే ప్రయోజనాలను ఉద్యోగ అవకాశాలను విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థిని శ్రీజ ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యం అందరిని అలరించింది. అనంతరం మోడరన్ జూనియర్ కాలేజీలో ఐఐటి /నీట్ సెక్షన్స్ లో ఎంపీసీ బైపీసీ చదువుతున్న పలువురు విద్యార్థులు ఇంటర్మీడియట్ లో తమ ప్రిపరేషన్ విధానాన్ని టెన్త్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పంచుకున్నారు.ఈ సందర్భంగా తమకు ఉన్న అనేక సందేహాలు తొలగాయని తల్లిదండ్రులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి,ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్,ఇంటర్ అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్,మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.



# హంసువర్మ వివాహానికి హాజరైనా ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 30 (నిజం చెపుతాం)గాంధీభవన్ ఇన్సూరెన్స్ విభాగం మాజీ రాష్ట్ర కన్వీనర్, హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన హంసువర్మ వివాహానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కొత్తకోట మండల కేంద్ర ఓ కళ్యాణమండపంలో నిర్వహించిన హంసవర్మ పెళ్లికి హాజరైన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో ఫోటోలు దిగుతూ కాసేపు సందడి చేశారు.ఈ వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్దలు యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లోకి ముగ్గురి కంటే ఎక్కువ అనుమతించవద్దు





**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 30 (నిజం చెపుతాం)ఆదివారం ఉదయం రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా వనపర్తి, కొత్తకోట మదనాపూర్, ఆత్మకూర్, అమర్ చింత మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అయింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ వనపర్తి మండలంలోని రాజపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో, మదనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో, ఆత్మకూర్ మండల పరిధిలోని పిన్నంచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, సజావుగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఓటర్ జాబితాను ప్రదర్శించాలని సూచించారు. అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఫారం 1 ప్రచురణ చేశారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతిరోజు నామినేషన్లను స్వీకరించిన అనంతరం సాయంత్రం టీ పోల్ యాప్ లోఅప్డేట్ చేయాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఒక ప్రపోజర్, మరొకరు లేదా ఇద్దరు మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలోకి అనుమతించాలని సూచించారు.ఆయా మండలాలహౌతహసీల్దార్లు,హౌఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 30 (నిజం చెపుతాం)గ్రామపంచాయతీ ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు.గ్రామపంచాయతీ సర్పంచి, వార్డు మెంబర్ ఎన్నికలు పూర్తయి, కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదులు ఇచ్చేందుకు ఎవరూ రావొద్దని తెలిపారు.

# గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 30 (నిజం చెపుతాం) అడ్డాకుల మండలం పెద్ద మునగాల చెడు గ్రామానికి చెందిన పుష్యమ్మ భర్త వెంకట్ రెడ్డిల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు సత్యనారాయణ స్వామి వ్రత తీర్థ ప్రసాదాలను స్వీకరించి దంపతులకు నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి మనిషి జీవితంలో సొంత ఇంటి నిర్మాణం ఓ కలగా ఉంటుందని వారికి నచ్చినట్లుగా ఇంటి నిర్మాణం చేసుకోవడం అభినందించదగ్గ విషయమని నూతన ఇంటిని నిర్మించుకొని గృహప్రవేశం చేసిన దంపతులకు ఎమ్మెల్యేలు అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో పెద్దమందడి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్యరెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన స్థలాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 30 (నిజం చెపుతాం)రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి డిసెంబర్ నెల 1న వనపర్తిహౌజిల్లా ఆత్మకూరు పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీశ్రీమతి సునిత రెడ్డి ఐపీఎస్. పోలీసు అధికారులను ఆదేశించారు.ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని జాతర మైదానం ఆవరణంలో హెలిప్యాడ్ మరియు పీజేపీ క్యాంప్ దగ్గర 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మరియు కృష్ణ నదిపై బ్రిడ్జి మరియు ఇండోర్ స్టేడియం వివిధ కార్యాలయాలను డిసెంబర్ నెల 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు మరియు పలుకార్యక్రమాలాకు వస్తున్న దృష్ట్యా ఆత్మకూరు పట్టణంలో హెలీప్యాడ్, పార్కింగ్, బారికేడింగ్,ఏర్పాట్లను ఆదివారం రోజు జిల్లా ఎస్పీ శ్రీ మతి సునిత రెడ్డి ఐపిఎస్. జిల్లా పోలీసు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.సిఎం,పర్యటన సజావుగా జరిగేలా శాఖ పరంగా పటిష్ట భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని సూచించారు.విఐపి, ప్రజా ప్రతినిధులకు వేరు వేరుగా పార్కింగ్ కు అనువైన స్థలాన్ని గుర్తించాలని తెలిపారు. వాహనాల మూవ్మెంట్ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలనిఅవసరమైన చోట బ్యారికేడ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు పోలీసుశాఖకు సహకరించాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఇలా అటవీ శాఖ అధికారి, అరవింద్, ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, డిసిఆర్బి డిఎస్పీ,బాలాజీ నాయక్, ఆత్మకూరు సీఐ,శివకుమార్,వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్,ఆత్మకూరు ఎస్సై, జయన్న, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బయ్యారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రోడ్డుపై గుంతలు పూడ్చివేత.

బయ్యారం:నవంబర్.30 (నిజం చెపుతాం)మండలంలో కేంద్రంలో అనేక నెలలుగా గాంధీ సెంటర్ నుండి ఆంధ్ర బ్యాంకు కు వెళ్లే ప్రధాన రహదారి వన్నం రామారావు ఇంటి సమీపంలో గుంతలు పడి బురదమయం అయి ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో గుంతలు పూడ్చడానికి గ్రామపంచాయతీ అధికారులు ట్రాక్టర్ తో మట్టి పోసి చదునుచేయకపోవడంతో అటువైపు వెళ్లే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను గమనించిన రిజిస్ట్రేషన్ 348/2021 ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం చేసి గుంతలను పూడ్చడం జరిగింది.రోడ్డు చదును చెయ్యడం పట్ల వాహనదారులు హర్షం



వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయిని ఇంద్రారెడ్డి,కపిల్,సంపత్ యాదవ్,బిజ్జ కనకయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 108 ఈ ఎం టీ లకు ప్రసూతి అత్యవసర సేవలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం

### - ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 30(నిజం న్యూస్)ఖమ్మంలో ఆదివారం రోజు 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ల (%జుమీం%) కోసం ప్రసూతి అత్యవసర పరిస్థితుల నిర్వహణ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలకు అత్యవసర సందర్భాల్లో మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన ప్రాథమిక, ప్రాక్టికల్ నైపుణ్యాలపై ఈ శిక్షణ జరిగింది.ఈ కార్యక్రమం ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్ ఆధ్వర్యంలో, ట్రైనర్ పర్వతమ్మ మార్గదర్శకత్వంలో జరిగింది. హై-రిస్క్ గర్భధారణ పరిస్థితులను గుర్తించడం, ప్రసవ సమయంలో ఎదురయ్యే సమస్యలను సమర్థంగా ఎదుర్కోవడం, అత్యవసర ప్రసవాల నిర్వహణ, ప్రసవానంతర రక్తస్రావం, ఈక్లాంప్సియా వంటి ప్రమాదకర పరిస్థితులకు తక్షణ చర్యలు తీసుకునే విధానాలపై



%జుమీ%లకు సంపూర్ణ శిక్షణ అందించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన నిర్ణయాలు, సురక్షిత రవాణా, టీమ్‌వర్క్ మరియు సరైన కమ్యూనికేషన్ ప్రాముఖ్యతను ట్రైనర్ పర్వతమ్మ వివరించారు. ఈ శిక్షణ %జుమీ%లకు మరింత నైపుణ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని నిర్వాహకులు తెలిపారు.

# ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు

### - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్,నవంబర్ 30,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున ప్రజావాణి



నిర్వహించబడదని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడునని, కావున ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

# రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలుతప్పవు.ఎస్ఐ సురేష్

వేలేరు నవంబర్ 30(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రెచ్చగొట్టే పోస్టులు సోషల్ మీడియా లో గాని,, ఇతర మాధ్యామలలో పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అదే విధంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో ప్రత్యర్థులపై రెచ్చగొట్టే విదంగా వ్యాఖ్యలు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని,



ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, ఏదైనా ఇతరులకు హాని కలిగించే విధంగా పోస్టులు షేర్ చేసిన నేరంగా పరిగణించి గ్రూప్ అడ్మిన్ ను కూడా బాధ్యులు చేసి కేసు నమోదు చేస్తామని, చట్టపరమైన చర్యలు తీసుకుంటమని వేలేరు ఎస్ఐ సురేష్ తెలిపారు.

# బాబోయ్ రక్తపింజర్లులిప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి

జడ్చర్ల నవంబర్ 30 (నిజం చెపుతాం) నవంబర్ మరియు డిసెంబర్ నెలలు రక్తపింజర పాములకు ప్రత్యుత్పత్తి కాలం కావటం మూలంగా జడ్చర్ల మరియు పరిసర ప్రాంతాల్లో ఒక్క నెలలోనే సుమారు 13 రక్తపింజర పాములను రక్షించినట్టు సర్పరక్షకుడు డా. బి. సదాశివయ్య తెలిపారు. గత నెల 27 వ తేదీ నుండి ఈ నెల 27 వ తేదీ లోపల ఒక నెల వ్యవధి లోనే 13 రక్త పింజర పాములను రక్షించామన్నారు. ఈ కాలంలో మగ రక్త పింజర్లు ఆడ రక్త పింజర కోసం అదే విధంగా ఆడ రక్త పింజర్లు మగవాటికోసం వెతుకుతూ దూర ప్రాంతాలకు తరలిపోతుంటాయన్నారు. ఈ సందర్భం లో వాటికి ఏదైనా ప్రమాదం సంభవిస్తుందని భావించినా లేదా ఏదైనా అడ్డంకి ఎదురైన ఇళ్లలోకి గానీ ఇంటి పరిసర ప్రాంతాల్లో కి గానీ వస్తుంటాయి. మరీ ముఖ్యంగా చిన్న చిన్న రాళ్ళ గుట్టలున్న ప్రాంతాలు, దేవునిగుట్ట తండా, పోలేపల్లి తండా, అదేవిదంగా రైస్ మిల్లు లు, పల్లి మిల్లు లు, ఊరి చివర ప్రాంతాల లో ఎక్కువగా దొరుకుతున్నాయన్నారు. ఈ పాములు నిశాచర జీవులని రాత్రి సమయం లో మాత్రమే ఎక్కువగా కనపడతాయన్నారు. ఈ పాములు జతకట్టిన తర్వాత సుమారు 5 నెలల తరువాత నేరుగా పిల్లల్ని కంటాయి. ఒక్కొక్క పాము 30 నుండి 40 పిల్లలని కంటాయి. అరుదుగా 75 వరకు పిల్లలని కనే అవకాశం ఉందన్నారు. వీటి విషం రక్త ప్రసరణ వ్యవస్థ మీద పని



చేస్తుందని, కరిచిన భాగం బాగా కందిపోయి ఎక్కువగా వాపు వస్తుందని ఎక్కువ సమయం హాస్పిటల్ కి పోకపోతే రక్త నాళాలు చిట్లిపోయి రక్తం కారే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ ఈ పాములతోజాగ్రత్త గాఉండాలని మీ పరిసర ప్రాంతాల్లో కనిపిస్తే 9963536233 నెంబర్ కి కాల్ చేయాలని సూచించారు. రైతులు రాత్రి వేళ పొలాల్లో సంచరించేటప్పుడు తప్పనిసరి వదులుగా ఉన్న దుస్తులు, టార్చ్ లైట్ తప్పనిసరి అని తెలిపారు. పాము కరిసిన తర్వాత ఇచ్చే విరుగుడు మందుకూడా వీటి విషం నుంచే తీస్తారు. కాబట్టి వీటిని సంపకుండా కాపాడుకోవలసిన బాధ్యత మన మీద వుందన్నారు.అవి కూడా ప్రకృతి లో భాగమే అని వాటికి కూడా జీవించే హక్కు ఉంది అని గుర్తెరగాలి అని సూచించారు.

# ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం

### - మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి

- యషు చాలెంజర్స్ ఛాంపియన్షిప్ 23వ కరాటే పోటీలను ప్రారంభించిన :రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి

జడ్చర్ల నవంబర్ 30, (నిజం చెపుతాం) ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం అని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు, పట్టణ కేంద్రంలోని ఆర్కే గార్డెన్ లో ఆదివారం యషు చాలెంజర్స్ ఛాంపియన్షిప్ 23వ జాతీయ కరాటే పోటీలను మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు కరాటే ఎంతో అవసరం అని కరాటే తో ఆహ్లాదనికి పెంపొందిస్తుంది అని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా కరాటే పోటీల ఏర్పాటు చేసిన కరాటే మాస్టర్లను అభినందించారు, గత 15 ఏళ్ల క్రితం కరాటే మాస్టర్లందరూ తన దృష్టికి మార్షల్ ఆర్ట్స్ కరాటేలను అభివృద్ధి పరచే విధంగా కృషి చేయాలని కోరినట్లు మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు, పట్టణ కేంద్రం లో ప్రతి మూడు ఆరు మాసాలకు ఒక్కసారి కరాటే పోటీలు నిర్వహిస్తారని జడ్చర్ల పట్టణ కేంద్రం కరాటే హబ్ గా ఏర్పాటయిందని ఆయన పేర్కొన్నారు, తాను గుల్బర్గాలో చదువుతున్నపుడు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తీసుకున్నట్లు మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు, తాను కూడా కరాటేను బ్రౌన్ బెల్ట్ మాస్టర్ నని పేర్కొన్నారు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునేందుకు తల్లిదండ్రులు విద్యార్థులను కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, వార్డు కౌన్సిలర్ చైతన్య,మాజీ మార్కెట్ చైర్మన్ పిట్టల మురళి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ధనిష్, రాంమోహన్, నరసింహ,శంకర్ నాయక్,మాజీ మూడ డైరెక్టర్ శ్రీకాంత్,కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,కరాటే శ్రీను, మహమూద్,బాలు, కరాటే మాస్టర్లు తాజుద్దీన్,గౌస్, ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు




# శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం కోనేరు పునః నిర్మాణానికి భూమి పూజ చేసిన మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి

జడ్చర్ల నవంబర్ 30, (నిజం చెపుతాం) పట్టణ కేంద్రంలోని 26 వార్డు జడ్చర్ల శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం కోనేటి పునః నిర్మాణానికి భూమి పూజ చేసిన రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి , అనంతరం కోనేరు వద్ద చెత్త తొలగించారు, అనంతరం అయ్యప్ప స్వాముల వంట గదిని ప్రారంభించిన రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి, వేంకటేశ్వర స్వామి, అయ్యప్ప స్వాముల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడగల్ యాదయ్య రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ప్రనిల్ చందర్ కౌన్సిలర్ జ్యోతి కృష్ణారెడ్డి, ప్రశాంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు



పాలాది రామ్మోహన్ మాజీ ముడా డైరెక్టర్ శ్రీకాంత్ బోయ కరాటే శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కోనేరు వద్ద చెత్త చెదారం తొలగించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల నవంబర్ 30, (నిజం చెపుతాం) పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పుష్కరిణి పునఃనిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి ...భక్తులతో కలిసి కోనేరు వద్ద చెత్త చెదారం తొలగించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పిట్టల మురళి రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ప్రనిల్ చందర్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



# అయ్యప్ప స్వాములకునూతన గది ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే మాతృమూర్తి

జడ్చర్ల నవంబర్30, (నిజం చెపుతాం), ఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం సన్నిధిలో శశికళ రెడ్డి ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప స్వాములకు వంట చేసుకుని గది కొరకు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మార్కెట్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి కౌన్సిలర్లు చైతన్య చౌహాన్ సుంకసారి రమేష్ కుమ్మరి రాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుక్క వెంకటేశ భాస్కర్ రెడ్డి కొంగలి ప్రశాంత్ రవి జగదీష్ చారి మరియు అయ్యప్ప స్వాములు



రామకృష్ణ స్వామి జయపాల్ రెడ్డి స్వామి గిరి స్వామి నరేష్ స్వామి తదితర స్వాములు పాల్గొనడం జరిగింది


# గుర్తూరు సర్పంచ్ అభ్యర్థిగా వెల్తూరి మాధవి పూర్ణచందర్


### - తొలిరోజు నామినేషన్ వేసిన మహిళా నాయకురాలు

తొర్రూరు నవంబర్ 30(నిజం చెప్పుతాం)స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తొలి విడత నామినేషన్ల ప్రక్రియ ఆరంభమైంది. ఆదివారం మండలంలోని గుర్తురు గ్రామంలో నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ మహిళా నేత వెల్తూరి మాధవి పూర్ణచందర్ నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం పదిన్నర గంటల నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్లు స్వీకరించారు. డిసెంబర్ 2న సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల సమయం ముగుస్తుంది. డిసెంబర్ 3న నామినేషన్లు పరిశీలించి చెల్లుబాటైన నామినేషన్ల వివరాలు ప్రకటిస్తారు. తిరస్కరించిన నామినేషన్లపై డిసెంబరు 4న అప్పీళ్లు స్వీకరించి మరుసటి రోజున పరిష్కరిస్తారు. డిసెంబరు 6వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను ప్రకటించనున్నారుడిసెంబర్ 14న పోలింగ్ జరగనుంది. కాగా కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా వెల్తూరి మాధవి పూర్ణచందర్ ఉన్నారు. దళిత , సామాజిక ఉద్యమాల్లో వారు క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు.టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఈ యశస్విని రెడ్డిల నాయకత్వంలో గ్రామంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. పార్టీ నాయకత్వం ఆదేశించి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటిస్తే గ్రామ అభివృద్ధికి పాటుపడతానని మాధవి పూర్ణచందర్ వెల్లడించారు.



# ఆర్.ఎఫ్.సి.ఎల్ అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు బయ్యాపు ప్రభంజన్ రెడ్డికి ఆత్మీయ సత్కారం





రామగుండం నవంబర్ 30, (నిజం న్యూస్)పొన్నం రాజన్న గౌడ్ స్వామిని కూడ మనాలి ఠాకూర్ సన్మానించినారు. మహిళా విభాగం నాయకురాలు పొన్నం రాజమణి ఆధ్వర్యంలో.. నిర్వహణ.మనాలి ఠాకూర్ ఆత్మీయ ఆహ్వానంపాల్గొన్న కాంగ్రెస్ నాయకులు బెంద్రం రాజి రెడ్డి,బూర్ల శ్రీనివాస్ఆర్.ఎఫ్.సి.ఎల్.శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి, ఆవరణంలో..బిక్ష సమయానికి విచ్చేసి, ఆమె చేతుల మీదుగా..స్వాములకు బిక్ష వడ్డించి వారిని హృదయపూర్వకంగా, డిసెంబర్ 5 న,ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణంలో..జరిగే మహా పడిపూజ ఉత్సవానికి అందరూ..స్వాములు రావాలని మనస్ఫూర్తిగా, స్వాములందరినీ ఆహ్వానించింది.ఆ తరువాత ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి, పూజలు నిర్వహించారు. తరువాత ఆలయం అధ్యక్షులు బయ్యాపు ప్రభంజన్ రెడ్డిని శాలువాలతో.. సత్కరించి,కమిటీ సభ్యులందరికి ఆహ్వానం అందించింది.పొన్నం రాజన్న గౌడ్ స్వామిని కూడ,మనాలి ఠాకూర్ సన్మానించారు.మహిళా విభాగం నాయకురాలు పొన్నం రాజమణి ఆధ్వర్యంలో..ఈ నిర్వహణ జరిగింది.ఆలయానికి ఎల్లపుడు ఆమె సహాయం అందిస్తానని,హామీ ఇచ్చింది.ఆమె వెంట ఎలుకలపల్లి గేట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బూర్ల శ్రీనివాస్,గౌతమి నగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు బెంద్రం రాజి రెడ్డి,ఆర్.ఎఫ్.సి. ఎల్.అయ్యప్ప స్వామి ఆలయం కమిటీ సభ్యులు,స్వాములు అధిక సంఖ్యలో.. పాల్గొన్నారు.

# గుంతలో పడ్డ ఆర్టీసీ బస్సు

వేలేరు నవంబర్ 30(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం ఆమ్లెట్ ఇచ్చుల్లపల్లి గ్రామములో ఉదయం 7:00గంటలకు సాయంత్రం 7:00గంటలకు వచ్చే హుస్నాబాద్ డిపో ఆర్టీసీ బస్సు సాయంత్రం ఇచ్చుల్లపల్లి వచ్చి వెనుకకు రివర్స్ తీసున్న క్రమంలో అదుపు తప్పి గుంతలో జారీ పడింది, బస్సులో ఉన్న



ప్రయాణికులు కండక్టర్ త్వరగా దిగగా సురక్షితంగా బయటపడ్డారు. అంతలోనే డ్రైవర్ సుధాకర్ రెడ్డి కన్నారంలో ఉన్న ఆర్టీసీ మెకానిక్ ముడికే సంపత్ జేసీబీ సహాయంతో మట్టి పోసి వైర్తో జేసీబీ లాగగానే బయటకు వచ్చింది. మొంత తుఫాను కురిసిన వర్షాలకు బీటి రోడ్డుకు పెద్ద గండి పడటం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ఇక్కడున్న గ్రామ ప్రజలు కాంట్రాక్టర్లకు అధికారులకు విన్నవించుకున్న ఆ గండిని పూడ్చడం లేదని ఇక్కడ ప్రజలు తీవ్రనికి ఆగ్రహం చేస్తున్నారు,తక్షణమే స్పందించాలని రేణుకుంట్ల వెంకన్న, మిడిదొడ్డి నరేష్, రత్నాకర్,రఘుపతి, కోలుగురి క్రాంతి,రాకేష్ గ్రామ పెద్దలు కోరుతున్నారు.

# ఏఐటీయుసి ఆధ్వర్యంలో..వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం








రామగుండం నవంబర్ 30,( నిజం న్యూస్) సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో..ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ కరీంనగర్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ ప్రాంతంలో ఉన్న సింగరేణి కార్మికులు, ఉద్యోగులు,పట్టణ ప్రజలు కంటి కి సంబంధించిన జబ్బులతో బాధపడుతున్న వారు ఈ శిబిరంలో ఉచితంగా వైద్యులు సేవలు అందించడం జరుగుతుందని, అవసరమైన వారికి వివిధ ఆరోగ్య భీమా కింద ఆపరేషన్ లు కరీంనగర్ లో వారి హాస్పిటల్ నందు చేస్తారని ఆయన పేర్కొన్నారు.కాగా ఈ శిబిరంలో వంద మంది కి పైగా హాజరు కాగా డాక్టర్ మైథిలి పరీక్షలు నిర్వహించారు.కొంత మంది కి ఆపరేషన్ లు అవసరమని డాక్టర్ నిర్ధారించారు.ఆపరేషన్ అవసరం ఉన్న వారికి కరీంనగర్ లోని వాసన్ ఐ కేర్ హాస్పిటల్ కి తీసుకెళ్ళి ఆపరేషన్ చేస్తామని డాక్టర్ తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో.. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను,బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్,వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వైద్యులు కే.మైథిలి,హాస్పిటల్ మేనేజర్ యాదగిరి, హాస్పిటల్ సిబ్బంది రమేశ్,అజయ్, అన్వేష్,స్నేహ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అగ్నిప్రమాద ఘటనపై కేటీఆర్ తీవ్ర ఆవేదన



హైదరాబాద్: జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అభయాంజనేయ స్వామి ఆలయ పరిసరాల్లో అర్ధరాత్రి జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు ఫోన్ చేసి మాట్లాడిన కేటీఆర్, క్షేత్రస్థాయిలో జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఉపాధి కోసం అప్పులు చేసి, ఎంతో కష్టపడి దుకాణాలు పెట్టుకున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు ఈ ప్రమాదంతో ఒక్కసారిగా రోడ్డున పడ్డాయని కేటీఆర్ ఆవేదన చెందారు. షాపుల్లో ఉన్న సరుకు, బొమ్మలు, ఇతర సామాగ్రి సర్వం అగ్నికి ఆహుతయ్యాయని, దాదాపు 30 కుటుంబాల భవిష్యత్తు నాశనమైందని, సుమారు రూ.కోటి వరకు ఆస్తి నష్టం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు.సకాలంలో ఫైర్ ఇంజన్లు రాకపోవడమే ఆస్తి నష్టం ఇంత భారీగా పెరగడానికి ప్రధాన కారణమని కేటీఆర్ మండిపడ్డారు. జగిత్యాల ఫైర్ ఇంజన్ రిపేర్‌లో ఉండటం, వచ్చిన ఒక ఇంజన్ పని చేయకపోవడం, గంట తర్వాత కోరుట్ల, కరీంనగర్ నుంచి వాహనాలు రావడం ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యానికి, నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ వైఫల్యానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.సర్వం కోల్పోయిన ఈ కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. జరిగిన ఆస్తి నష్టం, పూర్తిగా దెబ్బతిన్న వ్యాపారాన్ని, దుకాణాలు ఏమాత్రం పనికిరాని స్థితికి చేరడాన్ని దృష్టిలో ఉంచుకొని, మానవతా దృక్పథంతో ఒక్కో కుటుంబానికి రూ. 30 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రమాదం విషయం తెలియగానే అక్కడికి చేరుకుని, సహాయక చర్యల్లో పాల్గొని, బాధితులకు తక్షణ సాయంగా రూ.5000 అందజేసిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కేటీఆర్ అభినందించారు. స్థానికులకు, నష్టపోయిన కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోకుంటే, పార్టీ తరఫున ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

# సింగరేణి పరిరక్షణకై సింగరేణి పోరుగర్జన





**- 2026 జనవరి 2 నుండి,జనవరి 20 వరకు, గోలేట్ నుండి సత్తుపల్లి వరకు**

రామగుండం నవంబర్ 30, (నిజం న్యూస్)సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక హెచ్ఎంఎస్, ఐఎఫ్టియు,టీఎస్ యుఎస్,ఈ ఐ ఎఫ్ టి యు,టి ఎన్ టి యు సి, ఎస్ జి కే ఎస్, ఐఎఫ్టియు,ఏడు కార్మిక సంఘాల సమావేశము తేదీ: 30.11.25న, హెచ్ఎంఎస్ కార్యాలయం గోదావరిఖనిలో.. హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రియాజ్ అహ్మద్ అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశంలో..జి ఎల్ బి కే ఎస్–ఐఎఫ్టియు వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ,టీఎస్ యుఎస్, అధ్యక్షులు కామర గట్టయ్య,ఏఐఎఫ్టియు అధ్యక్షులు,జి. రాములు,టి ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు,ఎస్ జి కె ఎస్,అధ్యక్షులు,ఎస్. మహేందర్.లు సింగరేణి పరిరక్షణ కోసం చర్చించి కార్మికులకు పిలుపునిచ్చారు. తేదీ:14.12.25 న, సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కార్మిక సంఘాలు ఇతర మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడానికి నిర్వహించడం జరిగింది. 1.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు ఉద్యమించాలని 2.సింగరేణి నాలుగు బొగ్గు బాకులు సింగరేణికే చెందేటట్టుగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో మాట్లాడి తీసుకురావాలని వేలంలో పాల్గొనద్దని, సింగరేణిలో నేడు కార్మికుల ఎదుర్కొంటున్న అనేక ఆ పరిష్కృత సమస్యలు ముఖ్యంగా మెడికల్ బోర్డును యధావిధిగా కొనసాగించాలని, మారుపేరు కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పించడంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా,తదితర అనేక సమస్యల పరిష్కారం.సింగరేణి భవిష్యత్తు కోసం సింగరేణి కార్మిక వర్గం అంతా కలిసికట్టుగా ఉద్యమించాలని కార్మికులు కార్మిక సంఘాలు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో..కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఐ రాజయ్య ఎం కుమారస్వామి,దావు రమేష్,రవి,చింతల శేఖర్,కొండి శ్రీనివాస్,ఎం.ఏ బేగ్ రాజపోషం తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటును స్తంభింపజేయకూడదు



న్యూఢిల్లీ: పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందు కేంద్రం ఆదివారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో ప్రతిపక్షాలు ఎన్నికల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ, ఢిల్లీ పేలుడు, విదేశాంగ విధాన అంశాలను ఉభయ సభల్లో లేవనెత్తే అవకాశం ఉంది. అఖిలపక్ష సమావేశం అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ... అన్ని పార్టీలు విలువైన సూచనలను అందించాయని, ప్రభుత్వం వాటిని సానుకూలంగా తీసుకుందన్నారు. పార్లమెంటు సజావుగా పనిచేయాలని, అంతరాయాలను ఎదుర్కోకూడదని ఆయన చెప్పారు.సమావేశాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా సాగేలా ప్రభుత్వం అన్ని పార్టీలతో సంప్రదింపులు కొనసాగిస్తుందని మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఈ సాయంత్రం జరగనున్న బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశాలలో లేవనెత్తిన అంశాలపై చర్చిస్తామన్నారు. కొంతమంది నాయకులు సర్ విషయంలో సభలో గందరగోళం సృష్టించవచ్చని అన్నారు. ప్రతిపక్షం చెప్పేది వినడానికి మేము సిద్ధంగా ఉన్నామని, నేను సానుకూలంగా చెబుతున్నాను. పార్లమెంట్ అందరికీ చెందుతుందని, పార్లమెంటులో ప్రతి అంశాన్ని చర్చించడానికి ఒక పద్ధతి ఉందని ఆయన వెల్లడించారు.ఈ సమావేశంలో ప్రభుత్వం తరపున రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పాల్గొన్నారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ నాయకులు గౌరవ్ గొగోయ్, ప్రమోద్ తివారీ, డీఎంకెకు చెందిన టీఆర్ బాలు, టీఎంసికి చెందిన డెరెక్ ఓ బ్రియన్, ఐయుఎంఎల్‌కు చెందిన ఇటి మొహమ్మద్ బషీర్ పాల్గొన్నారు. రాజ్యసభలో పార్టీ అధ్యక్షుడు, సభా నాయకుడిగా బీజేపీ ప్రతినిధిగా కేంద్ర మంత్రి జేపీ నడ్డా హాజరయ్యారు. ఆర్జేడీకి చెందిన మనోజ్ ఝా, ఎస్ఏడీకి చెందిన హర్‌సిమ్రత్ కౌర్ బాదల్, జేడీ(యు)కి చెందిన సంజయ్ ఝా ఇతర సభ్యులుగా ఉన్నారు.

# పంచాయతీ ఎన్నికలు ఫ్రీ -ఫెయిర్ గా నిర్వహించాలి




**- సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి**
**- ఎం.సి.సి ఉల్లంఘనల పట్ల కఠినంగా వ్యవహరించాలి**
**-ఎన్నికల ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు**
**- ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించాలి**
**- ఎన్నికల ప్రచార ప్రక్రియ రెవెన్యూ అధికారులు రెగ్యులర్ గా..మానిటర్ చేయాలి**

రామగుండం నవంబర్ 30, (నిజం న్యూస్)పెద్దపల్లి జిల్లాలో.. పంచాయతీ ఎన్నికలు ఫ్రీ %డ% ఫెయిర్ గా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి అన్నారు.ఆదివారం సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,డిసిపి కరుణాకర్,అదనపు కలెక్టర్లు జె.అరుణ శ్రీ,డి.వేణులతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా.. సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ,ప్రతి ఎన్నిక మొదటిసారిగా నిర్వహిస్తున్నట్లు భావించి అధికారులు పని చేయాలని అన్నారు.ఎం.సి.సి అమలులో ఎటువంటి నిర్లక్ష్యం వహించడానికి వీలు లేదని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించేలా చూడాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో జరిగే ప్రతి ఖర్చు వివరాలు కట్టుదిట్టంగా అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలని అన్నారు. పోలింగ్,కౌంటింగ్ కేంద్రాలు వేర్వేరు ఉన్న చోట బ్యాలెట్ తరలింపు అప్రమత్తంగా చేయాలని అన్నారు. ప్రతి విడత పోలింగ్ కు రెండు రోజుల ముందు వైన్ షాప్స్ మూసి వేసేలా చూడాలని అన్నారు.తనిఖీ లలో జప్తు చేసే నిధులు నిబంధనలు ప్రకారం చేయాలని అన్నారు.పంచాయతీ ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించాలని,ఎక్కడ చిన్న పొరపాటు కావడానికి ఆస్కారం లేదని,ఫ్రీ అండ్ ఫేయిర్ గా..ఎన్నికలు నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఎం.సి.సి.నిబంధనల ఉల్లంఘనలు జర్గకుండా చూడాలని,అభ్యర్థులు వినూత్న రీతిలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తారని,దీనిని నిరోధించేందుకు పక్కా నిఘా పెట్టాలని అన్నారు.నామినేషన్ల సమయంలో అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల పరిమితి వివరాలు అందించాలని,నామినేషన్ లో ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీలో ఉండే ప్రతి అభ్యర్థికి ఎన్నికల ప్రచార వ్యయ వివరాల నమోదు చేసేందుకు రిజిస్టర్ లు కేటాయించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఎక్కడా కూడా,ఎన్నికల ప్రచారంలో భాగస్వామ్యం కావద్దని స్పష్టంగా తెలిపారు. అభ్యర్థుల ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, తద్వారా..ఎన్నికల పట్ల నమ్మకం పెరుగుతుందని,చిన్న ఫిర్యాదును కూడా నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. ప్రతి ఒక్కరు తమ విధులను పకడ్బందీగా నిర్వహిస్తూ బృందంగా పని చేయాలని,ఎన్నికల పారదర్శకంగా జరగాలని అన్నారు. ఎఫ్.సి.టి,ఎస్.ఎస్.టి ఏర్పాటు పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం ఎన్నికల సిబ్బంది శిక్షణ,బ్యాలెట్ పేపర్,ప్రింటింగ్ మేటిరయల్,బ్యాలెట్ బాక్స్,రవాణా వాహనాలు, గుర్తుల కేటాయింపు మొదలగు వివిధ అంశాలకు సంబంధించిన అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లా పరిధిలో మొదటి విడత డిసెంబర్ 11న,99 గ్రామాలు,896 వార్డులకు,రెండవ విడత డిసెంబర్ 14న 73 గ్రామాలు,684 వార్డులకు,మూడవ విడత డిసెంబర్ 17న 91 గ్రామాలు,852 వార్డులకు ఎన్నికల జరుగుతాయని అన్నారు. మొదటి విడత జరిగే 99 గ్రామ పంచాయతీలకు 823 నామినేషన్ స్వీకరించామని,రెండవ విడత నోటిఫికేషన్ నేడు విడుదల చేయడం జరిగిందని అన్నారు. నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తున్నామని,ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు.పంచాయతి ఎన్నికలకు సంబంధించి కలెక్టరేట్ లో హెల్ప్ డిస్క్ ఏర్పాటు చేశామని, అది 24 గంటలు పని చేసేలా మూడు షిఫ్టులలో సిబ్బంది నియమించామని అన్నారు.ఎన్నికల సంబంధించి వచ్చే వివిధ ఫిర్యాదులను పరిశీలించే సమస్యలను పరిష్కరించేందుకు వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో ర్యాలీలు, సభల నిర్వహణకు తహసిల్దార్,పోలీస్ అధికారులు అనుమతి అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. నామినేషన్ల ముగిసి అభ్యర్థుల ఫైనల్ అయిన తర్వాత ప్రలోభాలు పెరిగే అవకాశం ఉందని, క్షేత్రస్థాయిలో బృందాలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఎన్నికల ప్రచారం ను తహసిల్దార్,ఆర్డిఓ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని,కులాలు మతాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే రికార్డు చేసి నిబంధనలను ప్రకారం వారిని పోటీ నుంచి తొలగించే అవకాశం ఉంటుందని అన్నారు.ఎన్నికల సిబ్బంది కేటాయింపు పోలింగ్ కేంద్రాల వారీగా 3వ ర్యాండమైజేషన్ సాధారణ పరిశీలకుల ఆధ్వర్యంలో.. చేపట్టాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చాలా తీవ్రంగా ఉంటుందని,ఎక్కడ ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రౌడీ షీటర్లు,గత ఎన్నికల్లో సమస్యల సృష్టించిన వారిని బైండోవర్ చేయాలని అన్నారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు.కులాలు,మతాల మధ్య ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలు ఉపేక్షించడం జరగదని,బెల్ట్ షాపులను మూసి వేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో.. ఆర్డీఓలు బి.గంగయ్య, సురేష్, డీసీపీ. రామ్ రెడ్డి,ఏసిపి రమేష్,జడ్పీ సీఈఓ నరేందర్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని,డిపిఓ వీరు బుచ్చయ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్‌బిఐ రేటు తగ్గింపు : 25 బేసిస్ పాయింట్లు

ముంబై: ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు తగ్గుముఖం పట్టడంతో రాబోయే ద్రవ్య విధాన సమావేశంలో ఆర్‌బిఐ బెంచ్‌మార్క్ రుణ రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చు. అయితే రెండవ త్రైమాసికంలో జిడిపి 8.2 శాతం వృద్ధి అంచనాల కంటే మెరుగ్గా ఉన్న నేపథ్యంలో సెంట్రల్ బ్యాంక్ రేటును మార్చకుండా కొనసాగించే అవకాశం ఉందని కొందరు నిపుణులు భావిస్తున్నారు. ఇది బ్యాంకులు రుణ రేట్లను తగ్గించడానికి టోన్ సెట్ చేసింది. ఇది బ్యాంకులు గృహ మరియు కారు రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించడానికి ప్రోత్సహిస్తుంది. వినియోగదారుల ధరల సూచిక (%జ్రా×%) ఆధారిత ప్రధాన రిటైల్ ద్రవ్యోల్బణం గత రెండు నెలలుగా ప్రభుత్వం నిర్దేశించిన 2 శాతం తక్కువ బ్యాండ్ కంటే తక్కువగా ఉంది. అయితే, ఆర్థిక వృద్ధి పుంజుకోవడం, ఆర్థిక ఏకీకరణ, ప్రభుత్వ పెట్టుబడులను లక్ష్యంగా చేసుకోవడం, జిఎస్‌టి రేటు తగ్గింపు వంటి వివిధ సంస్కరణల కారణంగా ఆర్‌బిఐ వడ్డీ రేట్లపై తాత్కాలిక విరామం కొనసాగించవచ్చని కొందరు నిపుణులు భావిస్తున్నారు.